

# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం


రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 363 | సెప్టెంబర్ 3 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

# రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ

- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్ కు రాజ్‌నాథ్ ను ఆహ్వానించిన రేవంత్
- డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని విన్నపం
- రాష్ట్రంలో విమానాశ్రయాల విస్తరణపై రామ్మోహన్ తో చర్చించిన సీఎం






ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్య అతిథిగా సీఎం ఆహ్వానించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భాగమైన డిఫెన్స్ ఎక్స్‌పోలో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వద్ద ప్రతిపాదించిన డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం పునరుద్ధరణ అంశాన్ని రాజ్‌నాథ్ దృష్టికి తీసుకెళుతూ.. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని, అవసరమైతే మరో 750 ఎకరాలు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.అనంతరం పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడితో సమావేశమైన రేవంత్ రెడ్డి... రాష్ట్రంలోని

(మిగతా 2వ పేజీలో..)

## ఢిల్లీలో ఏం జరుగుతుంది

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 02**

తెలంగాణ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాల వ్యవహారం ఢిల్లీకి చేరింది, ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి మంత్రి కొండ సురేఖ చేరుకున్నారు. మరి కాసేపట్లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి జెసి వేణుగోపాల్ తో ఆమె భేటీ కానున్నారు. మరోవైపు ఇప్పటికే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, వరుసగా అధిష్టాన పెద్దలు సమావేశం అవుతున్నారు.చర్చల అనంతరం

(మిగతా 2వ పేజీలో..)




## గుర్తింపు సంఘాల ఎన్నికల తర్వాతే విలీనం: మంత్రి పొన్నం ప్రభాకర్!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 02**

ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల తరువాతే సంస్థ విలీనం ప్రక్రియ చేపట్టనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆర్టీసీ విలీన ప్రక్రియలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమిం చేందుకు ఈ ప్రక్రియలో కార్మికులను భాగస్వామ్యం చేయనున్నట్లు చెప్పారు. గుర్తింపు



(మిగతా 2వ పేజీలో..)

## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్: సీఎం విజయ్ ప్రకటన

- రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం
- గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు
- సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట
- ప్రజల్లో విశ్వాసం పెంచేందుకే ఈ నిర్ణయమన్న సీఎం విజయ్
- నీట్, ఎన్ఎల్‌సీ నిరసనకారుల కేసులపైనా కొనసాగుతున్న డిమాండ్లు

తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే

(మిగతా 2వ పేజీలో..)



## జనసేన ఎంపీ లింగమనేని కొడుకు యాక్సిడెంట్‌పై కేటీఆర్ రియాక్షన్

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 02**

జనసేన ఎంపీ లింగమనేని కొడుకు యాక్సిడెంట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్ షీట్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో మంత్రుల కొడుకులు దౌర్జన్యాలు చేస్తే కేసులు ఉండవని అన్నారు. వేరే పార్టీల ఎంపీల కుమారులు హైదరాబాద్‌లో నడిఒడ్డుపై గుద్ది చంపినా పోలీసులు

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## గుర్తింపు సంఘాల ఎన్నికల తర్వాతే విలీనం: మంత్రి పొన్నం ప్రభాకర్!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో గెలుపొందిన ప్రతి నిధుల అభిప్రాయా లకు అనుగుణంగా విలీనం జరుగుతుం దన్నారు. మంగళవారం సాయంత్రం బస్సు భవన్ లో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజాపాలన లో రవాణా శాఖ ప్రగతిని మీడియాకు మంత్రి వివరించారు. ఏపీలో విలీనం సందర్భంగా ఏర్పడిన ఇబ్బందులు తెలంగాణలో ఏర్పడకూడదనే ఈ నిర్ణయం తీసుకున్న ట్లు చెప్పారు.

## ఢిల్లీలో ఏం జరుగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

కొండ సురేఖను కేబినెట్ నుంచి తప్పిస్తారా? లేక శాఖ మార్పుతో సరి పెడతారా? అనే అంశంపై అధిష్టానం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, ఖర్గే, కేసీ వేణుగో పాలతో సుమారు గంటన్నర పాటు సమావేశమైనట్టు సమాచారం. ఈ భేటీలో కొండ సురేఖ వ్యవహారంతో పాటు పార్టీ క్రమశిక్షణ మంత్రివర్గం పునర్వ్యిష్ఠికరణ పెండింగ్ రెండు మంత్రి పదవులు కాంగ్రెస్ ప్రభుత్వ శ్రీ000 రోజులు పాలన తదితర అంశాలపై చర్చించినట్లు తెలుస్తుంది.

## జనసేన ఎంపీ లింగమనేని కొడుకు యాక్సిడెంట్‌పై కేటీఆర్ రియాక్షన్

(మొదటి పేజీ తరువాయి)

కాపాడుతున్నారని ఆరోపించారు. వేరే పార్టీల ఎంపీల పిల్లలు ప్రమాదాలు చేస్తే అరెస్టులు ఉండవు కానీ, తమపై మాత్రం అక్రమ కేసులు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. నడిరోడ్డుపై ప్రైవేట్ ఉద్యోగిని ఢీకొట్టి చంపినా ఇంతవరకు ఆ ఎంపీ కుమారుడిని అరెస్ట్ చేయలేదన్నారు. నేషనల్ హైవేలపై జరిగే యాక్సిడెంట్ వీడియోలే బయటకు వస్తుంటే, హైటెక్ సిటీలో పట్టపగలు జరిగిన ఈ ఘటన వీడియోలు ఎందుకు దాచారు? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.. రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ

(మొదటి పేజీ తరువాయి)

విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆదిలాబాద్, వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలని, కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రి గడ్డం వివేక్, ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, అనిల్ కుమార్ యాదవ్ తదితర నేతలు ఈ భేటీలలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఇదే: కవిత

**ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన సాగిందన్న కవిత**

**హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని మండిపాటు**

**రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ ప్రజల ప్రభుత్వమే వస్తుందని వ్యాఖ్య**

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వెయ్యి రోజుల కాలం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు, నెరవేర్చని హామీలతోనే సాగిందని ఆమె ధ్వజమెత్తారు. గడిచిన వెయ్యి రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల బతుకులను బాగు చేసింది ఏమీ లేదని, కేవలం కొందరి సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చిందని మండిపడ్డారు. హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం, సంక్షేమ గురుకులాల్లో భద్రత లేక విద్యార్థులు వరుసగా మరణించడం, జాబ్ నోటిఫికేషన్లు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం, పంటలకు మద్దతు ధర లేక అన్నదాతల బలవన్మరణాలు పెరిగిపోవడం.. వీటికి తోడు రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి నేరాలు నిత్యకృత్యం కావడమే ఈ ప్రభుత్వం సాధించిన అసలైన 'ప్రగతి' అని ఎద్దేవా చేశారు. ఉద్యమకారుల నెత్తురు చిందిన నాటి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, ఈ సర్కార్ కాలం చెల్లిపోయిందని హెచ్చరించారు. ప్రభుత్వ అరాచకాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని, ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో మళ్లీ ప్రజల ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.



# సెక్రటేరియట్ భద్రత అధికారులకు మంత్రి మాస్ వార్నింగ్..

**మళ్లీ రిపీట్ కావొద్దంటూ మంత్రి పొంగులేటి ఫైర్!**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 02**

ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ తలుపులు సామాన్యులకు ఎప్పుడూ తెరిచే ఉంటాయని గొప్పగా చెప్పిన మాటలు నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజల సమస్యల పరిష్కార వేదికగా ఉండాల్సిన తెలంగాణ ప్రజా సచివాలయం ఇప్పుడు సామాన్య ప్రజలకు అడుగుపెట్టలేని 'ఆంక్షల కోట'గా మారుతోంది. నాయకులు, వీ వీ ఐ పీ లకు రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నఅధికారులు..తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎక్కడెక్కడి నుంచో వస్తున్న సామాన్యులకు మాత్రం రెడ్ సిగ్నల్ చూపిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే అంశం పై మంత్రులకు కూడా పిర్యాదు అందినట్టు సమాచారం.

**రోజుకో నియమం.. విజిటర్ల నరకం..**

మంత్రులను, అధికారులను కలసి తమ వినతిపత్రాలు అందజేసేందుకు తెలంగాణలోని మారుమూల ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు సచివాలయానికి వస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచే సచివాలయంలోకి అనుమతిస్తారని ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఉదయం వేళల్లో ప్రజలను లోపలికి అనుమతించడం లేదు. సాయంత్రం 3 గంటల తర్వాతే రావాలంటూ గేట్ల వద్దే నిలిపివేస్తున్నారు. ఉదయాన్నే వచ్చిన సామాన్యులకు కనీసం తాగడానికి మంచి నీరు లేక గంటల తరబడి సచివాలయం బయటే నిరీక్షించాల్సి వస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త నిబంధన పేరుతో విజిటర్లను ఇబ్బంది పెట్టడం సర్వసాధారణమైపోయింది.

**వీఐపీలకొక న్యాయం.. సామాన్యులకొక న్యాయమా?**

ఒకవైపు సామాన్య ప్రజలను కనీసం గేటు దాటనివ్వని భద్రతా సిబ్బంది, వీఐపీలు , అధికార పార్టీ లీడర్లు రాగానే సెల్యూట్లు కొడుతూ కనీస వెరిఫికేషన్ కూడా లేకుండా లోపలికి పంపిస్తున్నారు. "ప్రజా పాలన అని చెప్పి తమకు ఈ ఆంక్షలేంటి? వీఐపీలకు ఒక న్యాయం, మా లాంటి సామాన్యులకు ఒక న్యాయమా?" అని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఈ పక్షపాత వైఖరిపై సచివాలయం వద్ద నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటోంది.

**సర్కార్‌పై పెరుగుతున్న విమర్శల పర్వం..**

ప్రజా సచివాలయంలో సామాన్యులకు చోటు లేకుండా పోవడంపై పౌర సమాజం, ప్రజా సంఘాలు ప్రతిపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ప్రభుత్వం అని పేరు చెప్పుకుంటూ ప్రజలనే




సెక్రటేరియట్ నుంచి దూరం పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అధికారుల సమన్వయ లోపం, ఎస్‌పిఎఫ్ సిబ్బంది అతి ఉత్సాహం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్న చర్చ నడుస్తోంది.

**అధికారులపై మంత్రి పొంగులేటి సీరియస్..**

సచివాలయం వద్ద సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు భద్రతా సిబ్బంది ప్రవర్తనపై సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. విజిటర్లను గంటల తరబడి బయట నిలబెట్టడం, రోజుకో రకమైన ఆంక్షలు విధిస్తుండటంపై సెక్రటేరియట్ భద్రతాధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్రటేరియట్ లో ఎస్పీఎఫ్ వ్యవహరిస్తున్న విధానంపై మంగళవారం మంత్రి పొంగులేటికి ఫిర్యాదులు అందాయి. వెంటనే ఐ అండ్ పీ ఆర్ సెక్రటరీ ముకుంద రెడ్డిని తన చాంబర్ కు పిలిపించుకొని ఆంక్షలు అంశంపై ఆరా తీసినట్లు సమాచారం.

**తక్షణ ఆదేశాలు..**

ప్రజా ప్రభుత్వంలో మీడియాకు ఎలాంటి ఆంక్షలు ఉండకూడదని మంత్రి పొంగులేటి నొప్పి చెప్పారు. ఎస్పీఎఫ్ స్టాఫ్ కు తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. మరోసారి తన దృష్టికి ఆంటీ వి రిపీట్ అయితే బాగోదని ఎస్పీఎఫ్ ఉన్నతాధికారులకు వార్నింగ్ ఇవ్వాలని మంత్రి పొంగులేటి చెప్పినట్లు సమాచారం.. ఇదే సమయంలో అక్కడ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ప్రజా ప్రభుత్వంలో సచివాలయానికి వచ్చే సామాన్యులను గౌరవించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకుని, సామాన్య ప్రజలకు సచివాలయంలోకి సజావుగా ప్రవేశం కల్పిస్తారో లేదో వేచి చూడాలి.

## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్: సీఎం విజయ్ ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. 2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు. ఆ సమయంలో రైతులు, ఉపాధ్యాయులపై పలు కేసులు నమోదు చేశారని, అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్లకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విజయ్ స్పష్టం చేశారు. కేసుల ఎత్తివేత నిర్ణయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, 'నీట్'కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలని సీపీఐ, ఎన్ఎల్‌సీ ఆందోళనకారులపై కేసులను రద్దు చేయాలని పీఎంకే పార్టీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే, ఈ డిమాండ్లపై టీవీకే ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

## నేపాల్‌లో ఉగ్రరూపం దాల్చిన నదులు.. మళ్లీ వరద ముప్పు!

హిమాలయ దేశం నేపాల్‌ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా రుతుపవనాలు చురుగ్గా ఉండటంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రధాన నదులు ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకర స్థాయికి చేరువయ్యాయి. ఈ నేపథ్యంలో, అధికారులు దేశంలోని మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు వరద హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.నేపాల్ హైడ్రాలజీ అండ్ మెటియరాలజీ విభాగం ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల నాటికి మూడు ప్రధాన నదుల్లో నీటిమట్టాలు హెచ్చరిక స్థాయిని దాటాయి. సింధూలి జిల్లాలోని సన్ కోశీ నది, గూర్ఖా జిల్లాలోని బుధి గండకి నది, దడెల్ధురా జిల్లాలోని మహాకాళి నదుల్లో నీటి ప్రవాహం ఆందోళనకరంగా ఉంది. ఈ నదుల్లో నీటిమట్టం మరింత పెరిగే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.మరోవైపు, లమ్‌జంగ్ జిల్లాలోని మర్స్యంగ్ది నదిలో ప్రవాహం ఇప్పటికే ప్రమాదకర స్థాయిని దాటింది. నిన్న రాత్రి 11:15 గంటలకు భుకుందెబెసి వాటర్ లెవెల్ మానిటరింగ్ కేంద్రం వద్ద ఈ నది ప్రమాద స్థాయిని దాటినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ నదిలో నీటిమట్టం ఇంకా పెరుగుతూనే ఉందని, ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఫ్లడ్ ఫోర్‌కాస్టింగ్ డివిజన్ పేర్కొంది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పు ఎక్కువగా ఉందని హెచ్చరించింది.ఈ పరిణామాల నేపథ్యంలో, నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆర్‌ఆర్‌ఎంఏ) ప్రజలకు కీలక సూచనలు చేసింది. ముఖ్యంగా మర్స్యంగ్ది నది దిగువ ప్రాంతాల ప్రజలు వెంటనే అప్రమత్తం కావాలని కోరింది. నదీ తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం రాజధాని ఖాట్మండు సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున, ప్రజలు అధికారిక హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ | గురువారం | 3 | 2026



# హైదరాబాద్- విజయవాడ రహదారికి గ్రీన్ సిగ్నల్

మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 02

హైదరాబాద్ నుంచి విజయవాడ మీదు గా మచిలీపట్నం వరకు వెళ్లే జాతీయ రహదారి-65కు భారీ అప్‌గ్రేడ్‌కు మార్గం సుగమమైంది. మొత్తం 285 కిలోమీటర్ల మేర రహదారిని ఆరు వరుసలుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు పబ్లిక్- ప్రైవేట్ పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.12,07 3.99 కోట్లుగా అంచనా..ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును మూడు ప్యాకేజీలుగా విభజించి పనులు చేపట్టనున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు తర్వాత ఆందోల్ మైసమ్మ ఆలయం సమీపం నుంచి విజయవాడ గొల్లపూడి వరకు 181 కిలోమీటర్ల మార్గాన్ని తొలి ప్యాకేజీగా అభివృద్ధి చేయనున్నారు. హైదరాబాద్ నుంచి నందిగామ వరకు 45 కిలోమీటర్ల భాగం రెండో ప్యాకేజీలో, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు 59.69 కిలోమీటర్ల మార్గం మూడో ప్యాకేజీలో ఉంటుంది.అధికారుల అంచనా ల ప్రకారం తొలి ప్యా కేజీకి రూ.7,321.97 కోట్లు ఖర్చవుతాయి. రెండో ప్యాకేజీకి రూ.2,965.11 కోట్లు, మూడో ప్యాకేజీకి రూ.1,786.91 కోట్ల వ్యయం అవుతుం దని అంచనా.. భూసే కరణ, రహదారి నిర్మాణం, జీఎస్టీ తదితర అన్ని వ్యయాలను కలిపితే ఒక్కో కిలోమీటరుకు సగటున రూ.38 కోట్ల వరకు ఖర్చు కానుంది.తెలంగాణలో యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా ఈ రహదారి సాగుతుం ది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్, కృష్ణా జిల్లా ల పరిధిలో పనులు కొనసాగనున్నాయి తెలంగాణ పరిధిలోని రెండు ప్యాకేజీలకు సంబంధించి భూసేకరణ కోసం రూ.1,453.88 కోట్ల వరకు అవసరమవు తుందని అంచనా వేశారు. ఈ రెండు ప్యాకేజీల కు కలిపి 1,387.628 హెక్టార్ల



భూమి అవసరం కాగా.. ఇప్పటికే 1,174.295 హెక్టార్ల భూమి అందుబాటులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఇంకా 213.33 హెక్టార్ల భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించాల్సి ఉంటుంది. ఇక విజయవాడ-మచిలీపట్నం విభాగంలో 351.185 హెక్టార్ల భూమి అవసరం కాగా.. 344.685 హెక్టార్లు అందుబాటు లో ఉంది. దీంతో అదనంగా సుమారు 6.50 హెక్టార్ల భూమి ని సేకరించాల్సి ఉంటుంది.

# హామీల మాటలు.. బాకీల మూటలు!

- "పింఛన్లు 4 వేలు చేస్తామన్నారు.. అవ్వా, తాతలను ముంచుతున్నారు" బీఆర్ఎస్ నేతల ధ్వజం

మన దునియా,చిన్నకోడూర్: సెప్టెంబర్ 02

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. "హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రజలకు బాకీలు మిగిల్చింది" అంటూ మండిపడ్డారు.మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు గారి ఆదేశాల మేరకు బుధవారం చిన్నకోడూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో "బాకీ కార్డుల" పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర తదితరులు ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.

**రైతులకు భారీగా బాకీ..**

నాలుగు ఎకరాల రైతుకు రైతుభరోసా కింద ?1.02 లక్షలు బాకీ ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వరి పంటకు ఎకరాకు ?500 బోనస్ హామీ మేరకు ఆరు పంటలకు కలిపి ఎకరాకు ?75 వేల బాకీ ఉందన్నారు.

**మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకూ హామీలే..**

మహిళలకు నెలకు ?2,500 ఇస్తామన్న హామీ మేరకు 33 నెలలకు ?82,500 బాకీ ఉందని పేర్కొన్నారు. వృద్ధులు, బీడీ కార్మికులకు నెలకు ?4 వేల పింఛన్ ఇస్తామన్న హామీ అమలు కాలేదని, దివ్యాంగులకు నెలకు 6 వేల పింఛన్ హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు.

**నిరుద్యోగులు, విద్యార్థుల పరిస్థితి ఏమిటి?**

నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని, నిరుద్యోగ భృతి కూడా అమలు చేయలేదని నాయకులు ఆరోపించారు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు



ఇస్తామన్న హామీలు కూడా అమలుకు నోచుకోలేదన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ?12 వేల కోట్లకు చేరాయని ఆరోపిస్తూ.. కాలేజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం ప్రశ్నార్థకంగా మార్చిందని మండిపడ్డారు.

**"ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి"**

రైతు కూలీలకు సంవత్సరానికి ?12 వేలు, ఆటో కార్మికులకు సంవత్సరానికి ?12 వేలు ఇస్తామన్న హామీలను కూడా ప్రభుత్వం అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో ఆడబిడ్డలకు ఇస్తామన్న తులం బంగారం హామీని కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు."ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా.. అవి ప్రజల జీవితాల్లో అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రైతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి" అని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బాకీ కార్డులను మండల కేంద్రంతో పాటుగా అన్ని గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాధకృష్ణ శర్మ, కూర మాణిక్య రెడ్డి, కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కన్నా రెడ్డి, శ్రీకాంత్, కొలను రఘు, రాజశేఖర్ రెడ్డి, మన్నె ఆనంద్, అనిల్, భాను చందర్ రాంబాబు, భాస్కర్, రాజయ్య, ప్రేమ్, రమేష్, టేకు తిరుపతి, చెరుకు నారాయణ, శరత్ బాబు, పలువురు పాల్గొన్నారు,..

## కొండా సురేఖతో కాంగ్రెస్ నేతల సమావేశంలో షాకింగ్ పరిణామం..

**మధ్యలోనే వెళ్లిపోయిన మీనాక్షి నటరాజన్**

మన దునియా,న్యూఢిల్లీ:సెప్టెంబర్ 02

కాంగ్రెస్ నేతల సమావేశంలో షాకింగ్ పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ మధ్యలోనే సమావేశం నుండి వెళ్లిపోయారు. ఢిల్లీలోని ఇంధిరా భావన్‌లో సమావేశం జరగ్గా.. ఈ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కొండా సురేఖ, ఖర్గే, కేసీ వేణు గోపాల్ పాల్గొన్నారు. గంటకు పైగా ఈ సమావేశం జరిగింది. అయితే సమావేశం పూర్తి కాకుండానే మీనాక్షి నటరాజన్ బయటకు రావడం ఆసక్తికరంగా మారింది. అంతే కాకుండా ఆమె వెళుతూ కొండా సురేఖపై చర్యల విషయం పార్టీ చూసుకుంటుందని వ్యాఖ్యానించారు. తాను పార్టీ గురించి మాత్రమే చర్చించేందుకు వచ్చానని అన్నారు. మరోవైపు సమావేశానికి వెళ్లే ముందు కొండా సురేఖ మాట్లాడుతూ.. పెద్ద పార్టీలతో సమావేశం అయ్యాక తాను అన్ని అంశాలపై మాట్లాడతానని అన్నారు. దీంతో సమావేశం లోపల ఏం జరిగింది. మీనాక్షి నటరాజన్ ఎందుకు మధ్యలోనే వెళ్లిపోయారు అనేది ఆస్తికరంగా మారింది.



## అహంకారపూరిత కొమ్ములు విరిచేస్తాము

- బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

మన దునియా, సెప్టెంబర్ 02,మంచిర్యాల జిల్లా



భారత రాజ్యాంగ నిర్మాత కల్పించిన హక్కులతో సర్పంచ్ గా ఎన్నికై భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా "బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సిర్స గ్రామపంచాయతీ ముందు పెట్టకుండా అడ్డుపడుతున్న సిర్స గ్రామ సర్పంచ్ గుడిసెల పోసక్క మహిళలకు హక్కులు కల్పించిన వ్యక్తినే అవమానించడం అంటే తమను తాము అవమానించుకున్నట్టే ఇటువంటి అజ్ఞాన పూరిత చర్యలను అహంకారపూరిత కొమ్ములను విరిచేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ హెచ్చరిస్తుంది సోదరిగా మీరంటే గౌరవం ఉన్నప్పటికీ మీరు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి ఎక్కడైతే విగ్రహానికి భూమి పూజ జరిగిందో అక్కడే నిర్మాణం జరగాలని లేనియెడల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ కోరుతుంది ఇటువంటి ఘటనలు మంచిర్యాల జిల్లాలో పునరావృతం కాకుండా సిర్స గ్రామ సర్పంచ్ గోడిసెల పోసక్క పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్పంచ్ పదవి నుండి బర్తరాఫ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది . దళిత మంత్రి నియోజవర్గంలోనే ఇలాంటి ఘటన జరిగినప్పటికీని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అంటే ఈ ఘటనకు మంత్రిగారు అనుకూలమా వ్యతిరేకమా? ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ఇక నుండి బహుజన్ సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదని రాజ్యాంగ వ్యతిరేకులను ఇంటికి సాగనంపుదామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి చెన్నూరి రాజు, చెన్నూరు నియోజవర్గం అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గోమాస బ్రహ్మనందం మందమర్రి మండల అధ్యక్షులు ఎండి రహీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## బావిపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు!

**త్రుటిలో లో తప్పిన భారీ ప్రమాదం**

మన దునియా,కరీంనగర్ జిల్లా:సెప్టెంబర్ 02



ఓ ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది, కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి వ్యవసాయ బావిపైకి దూసుకెళ్లిన ఘటనలో 54 మంది ప్రయా ణికులు త్రుటి లో ప్రాణాపాయం నుంచి తప్పించుకు న్నారు. కరీంన గర్ నుంచి హుస్నాబాద్ వైపుకు 54 మంది ప్రయాణి కులతో వెళ్తున్న ఈ బస్సు ప్రమాదానికి గురికావడంతో నలుగురు ప్రయాణి కులకు స్వల్ప గాయాలయ్యాయి. సకాలంలో బస్సు బావిలో పడి పోకుండా ఆగిపోవ డంతో భారీ ప్రమాదం తప్పిందని, స్థానికు లు చెబుతున్నారు. ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నా రని స్థానికులు తెలిపారు.

## శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న మోడిఫైడ్ సైలెన్సర్ బైక్‌లపై పోలీసుల చర్యలు:

**6 బైక్‌లు స్వాధీనం**

మన దునియా, సెప్టెంబర్ 02,మంచిర్యాల జిల్లా



మందమర్రి పట్టణ పరిధిలో సైలెన్సర్లను మోడిఫై చేసి, తీవ్రమైన శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ ప్రజలకు, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న మోటార్ సైకిళ్లపై మందమర్రి పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీ ల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా శబ్దాలు చేస్తూ ప్రయాణిస్తున్న 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం (సీజడ్) చేసుకున్నట్లు మందమర్రి సబ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలియజేశారు. ఆయా వాహనాలకు అమర్చిన మోడిఫైడ్ సైలెన్సర్లను తక్షణమే తొలగించి, సంబంధిత వాహనదారులకు, యువతకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఎస్.ఐ. హెచ్చరిక:**

"ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తొలగించి లేదా సైలెన్సర్లను మోడిఫై చేసి అధిక శబ్దాలు చేస్తూ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరం. దీనివల్ల వృద్ధులు, చిన్న పిల్లలు, మరియు రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనలపై నిరంతరం ప్రత్యేక నిఘా ఉంటుంది. ఎవరైనా రూల్స్ అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తాం."ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించవద్దని, ప్రశాంతమైన వాతావరణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్.ఐ. కోరారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## పోలీస్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సభ్యులకు జిల్లా ఎస్పీ అభినందనలు

**మన దునియా,హైదరాబాద్: సెప్టెంబర్ 02**



గద్వాల: –జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ నూతన కార్యవర్గం లో అధ్యక్షుడిగా బి. రఘుపతి నాయుడు, ఉపాధ్యక్షులుగా వి. ప్రదీప్ కుమార్, బి. చంద్రకాంత్, కార్యదర్శిగా టి. శేఖర్, జాయింట్ సెక్రటరీగా ఎ.వై. ప్రసాద్, ట్రెజరర్‌గా శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి. భీమేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వై. జమ్మన్న, హనుమంతు, కె. దివ్యవాణి, జి. నాగమణి, బి. గజేంద్ర, డి. అంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పోలీస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పోలీస్ అసోసియేషన్ సిబ్బంది సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా పనిచేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది మధ్య పరస్పర సమన్వయం పెంపొందిస్తూ, ప్రతి ఒక్కరి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ప్రతి సిబ్బంది సంక్షేమం ముఖ్యమని, విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం అసోసియేషన్ చొరవ తీసుకోవాలని తెలిపారు. అదే సమయంలో పోలీస్ శాఖ క్రమశిక్షణ, ప్రతిష్టకు భంగం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సిబ్బంది సమస్యల పరిష్కారం, సంక్షేమం, ఐక్యత ప్రధాన లక్ష్యాలుగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని ఆశిస్తున్నామని జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ పేర్కొన్నారు. నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, సిబ్బందికి మరియు అధికారులకు మధ్య సమన్వయ వారధిగా నిలవాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు.

## నిజాంసాగర్ ఆయకట్టుకు సాగునీరు.. పూజలు నిర్వహించి విడుదల చేసిన ఎమ్మెల్యేలు.

- ప్రతి ఎకరాకు నీరందేలా చర్యలు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి...

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



రైతన్నలకు శుభవార్తగా నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువకు సాగునీటిని విడుదల చేశారు. జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బుధవారం నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద పూజలు నిర్వహించి ప్రధాన కాలువకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు సాగునీటిని పొదుపుగా, సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. సాగునీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వానాకాలం పంటలకు సాగునీటి కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

## నాపై కాదు.. ముందు సీఎంపై చర్యలు తీసుకోండి':

**ఖర్గేతో భేటీ అనంతరం కొండా సురేఖ ఫైర్**

**మన దునియా,న్యూఢిల్లీ: సెప్టెంబర్:02**



ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆమె, తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందే సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్ఠానాన్ని డిమాండ్ చేశారు. తన కూతురు మాట్లాడిన దానికి తనపై చర్యలు తీసుకోవద్దని సురేఖ స్పష్టం చేశారు. మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ చెబుతుంటారని గుర్తు చేస్తూ, తన కూతురిని రెచ్చగొట్టినందుకే ఆమె విమర్శలు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. 'పార్టీలో బీసీలకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయమా?'అని సురేఖ తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

# సీపీఎస్పై ఉద్యోగుల నిరసన గళం





**మన దునియా,ములుగు: సెప్టెంబర్ 02**

కాంట్రిబ్యూటరీ పింఛను విధానం (సీపీఎస్)పై జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు నిరసన గళం వినిపించాయి. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగ సంఘాల ఐకాస ఆధ్వ ర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. కలెక్టరే ట్ లో మధ్యాహ్న భోజన విరామ సమయాన ఐకాస జిల్లా చైర్మన్ పోలు రాజు ఆధ్వర్యంలో నిరసన తెలి పారు. ఐకాస జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్(రెవెన్యూ) మహేందర్జీకి వినతి పత్రాన్ని అందించారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవికాంత్, కార్యదర్శి చైతన్య, ఐకాస నాయకులు ఆదిరెడ్డి, సమ్మారావు, ఉదయ్కుమార్ రెడ్డి, కుమారస్వామి, అహ్మద్, యశ్వంత్, సరిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## జన్నారంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; సెప్టెంబర్ 02:**

జన్నారం: జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జనసేన పార్టీ నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో నిర్వహించడం సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు మూగల వెంకటేష్, నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కొమురవెల్లి సుందుల్ స్వరాజ్, బండారి సంజీవ్, శేఖర్, సిద్దు, సుజిత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు నాయకులు, అభిమానులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కస్తూరిబా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో 18 ఖాళీల భర్తీ

**సెప్టెంబర్ 3 నుంచి 10 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి**

**మన దునియా,ములుగు జిల్లా: సెప్టెంబర్ 02**

ములుగు జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, బండారుపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో ఖాళీగా ఉన్న 18 పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ములుగు జిల్లా వాసులై ఉండాలని పేర్కొన్నారు. బండారుపల్లి ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో ప్రధాన వంటమనిషి పోస్టు ఒకటి, వెంకటాపూర్ కస్తూరిబా విద్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, సహాయ వంటమనిషి పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గోవిందరావుపేట కస్తూరిబా విద్యాలయంలో నైట్ వాచ్ వుమెన్, ప్రధాన వంటమనిషి, సహాయ వంటమనిషి పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. ఏటూరునాగారం కస్తూరిబా విద్యాలయంలో సహాయ వంటమనిషి పోస్టు ఒకటి, మంగపేటలో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, సహాయ వంటమనిషి పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కన్నాయిగూడెంలో డే వాచ్ వుమెన్, ప్రధాన వంటమనిషి, పారిశుద్ధ్య సిబ్బంది, సహాయ వంటమనిషి, ఏఎన్ఎం పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని వివరించారు. వాజేడులో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, వెంకటాపురంలో సహాయ వంటమనిషి పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్మీడియట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఏఎన్ఎం శిక్షణ ధ్రువపత్రం కలిగి ఉండాలన్నారు. ప్రధాన వంటమనిషి పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఎక్కువ మందికి వంట చేసిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. నైట్ వాచ్ వుమెన్, డే వాచ్ వుమెన్ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, గుర్తింపు పొందిన భద్రతా సంస్థలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. సహాయ వంటమనిషి, పారిశుద్ధ్య సిబ్బంది పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని వివరించారు. అభ్యర్థులు సెప్టెంబర్ 3 నుంచి 10వ తేదీ మధ్య సంబంధిత మండల కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మాత్రం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబర్ 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు బాలికల విద్యాభివృద్ధి అధికారి బి. రజితను 9666294715 నంబరులో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.



జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము
ములుగు జిల్లా

విద్యాశాఖ – పత్రిక ప్రకటన

Rc. No. 2779/A1/KGBV/Re-Engage/2020-21 Date: 01 .09.2026

ములుగు జిల్లా లోని వివిధ (08) KGBV లలో మరియు TGMS గర్ల్స్ హాస్టల్, బండారుపల్లి లలో ఖాళీగా ఉన్న (18) పోస్ట్ లను భర్తీ చేయుటకు గాను క్రింద తెలుపబడిన విద్యార్హతలు కలిగి ఉండాలని మరియు ములుగు జిల్లా వాస్తవ్యులు అయి ఉండాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. సిద్ధార్థ రెడ్డి గారు తెలియజేశారు.

| S. No | Designation | Qualification | Remarks |
|---|---|---|---|
| 1 | ANM | Intermediate with ANM Training Certificate from Government recognized institution | |
| 2 | Head Cook | 10th class and experience in cooking for large groups | |
| 3 | Watch Women | 10th class and preferably trained by a reputed security agency | |
| 4 | Assistant Cook cum helper | 7th Class | |
| 5 | Sweeper cum Scavenger | 7th Class | |

ఖాళీల వివరాలు కింద సూచించనైనది :

| S. No | Mandal | Name of KGBV/Girls Hostels | Name of the Post | No. Of Vacancies |
|---|---|---|---|---|
| 1 | Mulugu | TGMS Girls Hostel, Bandarupally | Head Cook | 01 |
| 2 | Venkatapur | KGBV Venkatapur | Sweeper Cum Scavenger | 01 |
| 3 | Venkatapur | KGBV Venkatapur | Assistant Cook | 01 |
| 4 | Govindaraopet | KGBV Govindaraopet | Night Watch Women | 01 |
| 5 | Govindaraopet | KGBV Govindaraopet | Head Cook | 01 |
| 6 | Govindaraopet | KGBV Govindaraopet | Assistant Cook | 01 |
| 7 | Eturnagaram | KGBV Eturnagaram | Assistant Cook | 01 |
| 8 | Mangapet | KGBV Mangapet | Sweeper Cum Scavenger | 01 |
| 9 | Mangapet | KGBV Mangapet | Assistant Cook | 03 |
| 10 | Kannaigudem | KGBV Kannaigudem | Day Watch Women | 01 |
| 11 | Kannaigudem | KGBV Kannaigudem | Head Cook | 01 |
| 12 | Kannaigudem | KGBV Kannaigudem | Sweeper Cum Scavenger | 01 |
| 13 | Kannaigudem | KGBV Kannaigudem | Assistant Cook | 01 |
| 14 | Kannaigudem | KGBV Kannaigudem | ANM | 01 |
| 15 | Wazeedu | KGBV Wazeedu | Sweeper Cum Scavenger | 01 |
| 16 | Venkatapuram | KGBV Venkatapuram | Assistant Cook | 01 |
| | | GRAND TOTAL | | 18 |



–02–

ధరఖాస్తులను దివి 03.09.2026 నుండి దివి 10.09.2026 సాయంత్రం 3.00 గంటల వరకు వారి వారి సంబందిత మండల కార్యాలయములో సమర్పించగలరు మరియు ANM ధరఖాస్తులు మాత్రము దివి 03.09.2026 నుండి దివి 10.09.2026 సాయంత్రం 3.00 గంటల వరకు జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యాలయములో సమర్పించగలరు అని – జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. సిద్ధార్థ రెడ్డి గారు తెలియజేశారు.

ఇతర వివరముల కొరకు శ్రీమతి బి. రజిత, GECO గారి యొక్క ఫోన్ no: 9666294715 కు సంప్రదించగలరు

జిల్లా విద్యాశాఖాధికారి
ములుగు

01.09.2026

దీని వెంట (15) ప్రతులను జత పరిచి జిల్లా పౌర సమాచార అధికారి, ములుగు జిల్లా గారికి అన్ని దినపత్రికలలో ప్రచురించుటకు సమర్పించనయినది.
స్టాక్ ఫైల్ కొరకు

# పరకాల అమరవీరులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఘన నివాళి





**తెలంగాణ విమోచన పోరాటంలో వారి త్యాగం చిరస్మరణీయం**

**అమరుల త్యాగాలకు జాతీయ చరిత్రలో సముచిత గుర్తింపు ఏది?**

**కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి: నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి**

**మన దునియా,పరకాల: సెప్టెంబర్ 02**

పరకాల: తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన పరకాల అమరవీరులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ బూర నర్సయ్యగౌడ్, కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థాన ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించేందుకు మరో 13 నెలలు పోరాడాల్సి వచ్చిందన్నారు. నిజాం పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో కీలక అధ్యాయమని పేర్కొన్నారు.

**పరకాల ఘటన.. దక్షిణ భారత జలియన్‌వాలాబాగ్**

1947 సెప్టెంబర్ 2న పరకాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి భారతదేశంలో విలీనం కావాలనే ఆకాంక్షను చాటేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారని తెలిపారు. వారిపై రజాకార్లు, పోలీసులు కాల్పులు జరపడంతో 22 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఈ ఘటనను దక్షిణ భారతదేశ జలియన్‌వాలాబాగ్‌గా పరకాల చరిత్రలో గుర్తుంచుకుంటున్నామని పేర్కొన్నారు."ఆ 22 మంది కేవలం పరకాల కోసం ప్రాణత్యాగం చేయలేదు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, భారతదేశంతో తెలంగాణ విలీనం కోసం తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగం తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతుంది" అని నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు.

**ఓటుబ్యాంకు రాజకీయాలతో చరిత్రను మరుగున పెట్టొద్దు**

తెలంగాణ విమోచన పోరాటంలో అమరులైన వారి త్యాగాలకు జాతీయ స్వాతంత్ర్య చరిత్రలో సముచిత గుర్తింపు ఎందుకు లభించలేదో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రను గుర్తు చేసుకోవడం ఎవరి మీద ద్వేషం పెంచడం కోసం కాదని, వాస్తవాలను భావితరాలకు తెలియజేసి అమరవీరుల త్యాగాలను గౌరవించేందుకేనని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎం రాజకీయ ఒత్తిళ్లకు, ఓటుబ్యాంకు రాజకీయాలకు భయపడి తెలంగాణ విమోచన చరిత్రను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను రాజకీయ ప్రయోజనాల కోసం మరుగున పెట్టడం సరికాదన్నారు.



**సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి**

సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ 1998 నుంచే డిమాండ్ చేస్తోందని నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ విమోచన పోరాట చరిత్రను గ్రామగ్రామాన, యువతలోకి తీసుకెళ్లేందుకు బీజేపీ తరఫున విస్తృత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ధర్మారావు, ప్రేమేందర్‌రెడ్డి, రావు పద్మ, ఖలీ ప్రసాద్, రాజేశ్వర్‌రావు, వన్నాల శ్రీరాములు, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరకాల అమరవీరులకు జోహార్లు..

# ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం





**వచ్చి ప్రజలను మోసం చేసింది**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని అన్నారు. రైతులకు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. వృద్ధులకు పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం

మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, భవిష్యత్‌లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోరిల్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుబేర్,అంజిరెడ్డి, నార్ల రత్నకుమార్, సర్పంచ్ ధర్మ తేజ, మోచి గణేష్, బాడీ శ్రీనివాస్ అక్బర్ ఖలీల్ ఫిరోజ్ సాయి శివ రమేష్ యాదవ్ సద్దాం వైయస్ దాస్ నందు హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు

## మాజీఎమ్మెల్యే బిగాలగణేష్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచింది : మాజీ ఎమ్మెల్యే బిగాల



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా : బిగల గణేష్ గుప్త రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలను నట్టేట ముంచిందని అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. నగరంలోని నిజామాబాద్ ధర్నా చౌక్‌లో వెయ్యిరోజుల్లో కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై ఫ్లెక్సీలను ప్రదర్శించారు.

బిగల గణేష్ గుప్తా ఏం ఉద్దరించారని సంబరాలు

వెయ్యి రోజుల పాలన పూర్తయిందని కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారని.. వారు ఏం ఉద్దరించారో స్పష్టం చేయాలని బిగాల పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్? ప్రభుత్వం గతంలో ఉన్న పథకాలకు మంగళం పాడిందని ఆయన ఆరోపించారు. 420హామీలు ఇచ్చి వాటిలో ఏమీ అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. తమ బతుకులు మారుతాయని కాంగ్రెస్‌కు ఓటేస్తే వారి నోట్లో మట్టి పోస్తున్నారని దుయ్యబట్టారు.

బిగ్ 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీ..

రేవంత్?రెడ్డి ఇచ్చిన హామీలు విఫలమైనందున ఆ హామీలతో కూడిన 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమాలు తెలుపుతున్నామని బిగాల పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతూకిరణ్, బీఆర్ఎస్ సిటీ అధ్యక్షుడు సిర్పరాజు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు సత్యప్రకాశ్, సుజిత్ సింగ్ ఠాకూర్, ఢిల్లోడ్ ఆకాశ్, మంజుల యాదవ్, జమాల్ పూర్ రమేశ్, నీలగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 15 ఏళ్లుగా పూర్తి కాని అంగన్వాడీ భవనం ఇంకా ఎప్పటికి...?

**ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం పూర్తి కాని వైనం**

**అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కాట్రపల్లి అంగన్వాడీ భవనం**

**చిన్నారుల కోసం నిర్మించిన భవనం.. పట్టించుకునే నాథుడే లేరా..?**

**మన దునియా,శాయంపేట:సెప్టెంబర్ 02**



చిన్నారులకు మెరుగైన వసతులతో అంగన్వాడీ కేంద్రాన్ని అందించాలనే లక్ష్యంతో చేపట్టిన భవన నిర్మాణం 15 ఏళ్లు గడిచినా పూర్తికాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నిర్మాణం చేపట్టిన అంగన్వాడీ భవనం ఏళ్ల తరబడి అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. నిధులు మంజూరై పనులు ప్రారంభమైనా నిర్మాణం ఎందుకు పూర్తికాలేదన్న ప్రశ్నకు సంబంధిత అధికారుల వద్ద సమాధానం కరువైంది.ఒకటి కాదు..రెండు కాదు..ఏకంగా 15 ఏళ్ల కాలం గడిచిపోయింది.తరాలు మారుతున్నా అంగన్వాడీ భవనం మాత్రం పూర్తి దశకు చేరుకోలేదు. చిన్నారులకు విద్య,పౌష్టికాహారం, ప్రాథమిక సంరక్షణ అందించాల్సిన అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం లేకపోవడం ఏళ్లు గడిచినా.. అడుగు ముందుకు పడదే...! అంటూ గ్రామస్తుల్లో ఆవేదన కలిగిస్తోంది. నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడానికి అసలు కారణమేంటి...? పనులు ఎందుకు ముందుకు సాగడం లేదు...? నిధుల కొరతా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..? లేక అధికారుల పర్యవేక్షణ లోపమా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?**

ప్రభుత్వ అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉంటే సంబంధిత అధికారులు కనీసం పరిశీలించి పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత ఉంది.కానీ కాట్రపల్లి అంగన్వాడీ భవనం విషయంలో మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజాధనం వెచ్చించి ప్రారంభించిన నిర్మాణం ఇలా మధ్యలోనే నిలిచిపోవడం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందని అంటున్న గ్రామస్తులు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,నిర్మాణానికి ఉన్న అడ్డంకులను గుర్తించి వెంటనే పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

**చిన్నారుల భవనానికే ఇంత నిర్లక్ష్యమా...?**

అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ప్రాథమిక విద్య,పౌష్టికాహారం,ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. అలాంటి కేంద్రానికి శాశ్వత భవనం నిర్మాణం 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటం చిన్నారుల భవనానికే ఇంత నిర్లక్ష్యమా...? అంటూ ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాట్రపల్లి అంగన్వాడీ భవన నిర్మాణంపై పూర్తి వివరాలు సేకరించి,పనులు ఎక్కడ ఆగిపోయాయి..? ఇప్పటివరకు ఎంత నిధులు ఖర్చయ్యాయి..? మిగిలిన పనులకు ఎంత అవసరం..? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.15 ఏళ్ల నిరీక్షణకు ఇకనైనా తెర పడుతుందా..?కాట్రపల్లి అంగన్వాడీ భవనానికి మోక్షం ఎప్పుడు..?అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడు వైఎస్సార్: సీఎం రేవంత్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 02**



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాలనపై తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఆయన చిత్రపటానికి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వంటి ప్రతిష్టాత్మక అభివృద్ధి పనులతో పాటు రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ఆరోగ్యశ్రీ వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాలతో వైఎస్సార్ తెలుగు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని ఈ సందర్భంగా సీఎం ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా అంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్ తదితరులు ఉన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇప్పటికీ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన నిరంతర కృషి చిరస్మరణీయమని నేతలు కొనియాడారు.

## కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు : మాజీ ఎమ్మెల్యే షకీల్

**కాంగ్రెస్ థౌసండ్ రాష్టంలో కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు : మాజీ ఎమ్మెల్యే షకీల్**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. నిజామాబాద్ : హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్? పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బోధన్? మాజీ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన సందర్భంగా పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

**కాంగ్రెస్ థౌసండ్ - నిజామాబాద్**

నిజామాబాద్ కాంగ్రెస్ రాష్టంలో కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు : మాజీ ఎమ్మెల్యే షకీల్ హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు.శాశి కిరణ్ మొట్టల నిజామాబాద్ జిల్లా హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. కాంగ్రెస్? వెయ్యి రోజుల పాలన సందర్భంగా బోధన్ పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

**కాంగ్రెస్ థౌసండ్ బోధన్? చౌరస్తాలో..**

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. షకీల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని.. వెయ్యి రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. రాష్టంలో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్? ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదని మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని షకీల్ పేర్కొన్నారు. 420 మీటర్ల కాంగ్రెస్ అబద్ధపు హామీల ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, సీనియర్ నాయకులు గిరిధర్ గంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు। బోధన్? చౌరస్తాలో.. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పూర్తయిన సందర్భంగా బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. షకీల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఆచరణలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందని.. వెయ్యి రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. రాష్టంలో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్? ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదని మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని షకీల్ పేర్కొన్నారు. 420 మీటర్ల కాంగ్రెస్ అబద్ధపు హామీల ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, సీనియర్ నాయకులు గిరిధర్ గంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కౌన్సిలర్లు పాల్గొన్నారు



# హామీల బాకీ కార్డులతో బీఆర్ఎస్ సమరభేరి








**ఖానాపూర్‌లో భారీ ర్యాలీ.. హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు**

**బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; సెప్టెంబర్ 02:**

ఖానాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఖానాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్ నుంచి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకే 'హామీల బాకీ కార్డులు' ప్రదర్శిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చి 33 నెలలు పూర్తవుతున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేర్చాలని కోరారు. విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు బోనస్ వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలు, ఆటో కార్మికులు, యువతకు ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. "ఈ బాకీ కార్డులు ఎవరి మీద వ్యక్తిగత విమర్శలు చేయడానికి కాదు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికి, ప్రజలకు రావాల్సిన హక్కులను ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేయడానికి తీసుకొచ్చాం" అని జాన్సన్ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు, ప్రజలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ వాళ్ల కాళ్ల ముందు తెలంగాణ ఆత్మగౌరవం: మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

- **కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్య పాలనపై సూర్యాపేటలో బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ - 420 మీటర్ల ఫ్లెక్సీపై 420 హామీల ప్రదర్శన**

**మన దునియా,సూర్యాపేట సెప్టెంబర్ 02**



మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పి తరిమికొట్టే రోజులు ఆసన్నమయ్యాయని మాజీ రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా 420 మీటర్ల ఫ్లెక్సీపై 420 హామీలను ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ, 2014కు ముందు తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీలో తాకట్టు పెట్టినట్టు, నేడు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వాళ్ల కాళ్ల ముందు పెట్టాడన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తూ పదవులు, అవినీతి సొమ్మును పంచుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు.పదేళ్లపాటు తెలంగాణను స్వర్ణయుగంగా చేసిన మాజీ సీఎం కేసీఆర్ జోలికి వస్తే సహించేది లేదని, ఆయన పట్ల నోరు పారేసుకుంటే జైలుకు పంపడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు, 33 నెలలు కావస్తున్నా 420 హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలపై అదనపు భారాలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గెలిచినా ఓడినా ప్రజల మధ్యనే ఉంటుందని, ప్రజల కోసమే పని చేస్తుందన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పదేళ్లు రాష్ట్రానికి ఆదర్శంగా సేవలందిస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఒక్క శిలాఫలకం కూడా వేయలేదన్నారు.యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, కరెంటు, ఎరువులు.. ఏ ఒక్కటీ ఇవ్వలేదని, రేవంత్ రెడ్డి పాలన చేదు నిజమని ప్రజలకు అర్థమైందన్నారు. సూర్యాపేటలో కాంగ్రెస్ నేతలు మూడు గుంపులుగా అవాకులు చవాకులు పేలుతున్నారని, సద్దుల చెరువుపై మొక్కలకు నీళ్లు పోయలేని దద్దమ్మలు వాళ్లన్నారు. పత్తి, వరి చేలకు నీళ్లు లేక ఎండుతున్నాయని, రైతులు నీళ్లు, కరెంటు, యూరియా లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలనే లక్ష్యంతో వారం రోజుల ఉద్యమ కార్యాచరణ రూపొందించామని, ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు.

# పవన్ కళ్యాణ్ బర్త్‌డే వేడుకలు ఘనంగా..

**మల్లంపల్లిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న యువకులు**

**మన దునియా,ములుగు జిల్లా: మల్లంపల్లి:సెప్టెంబర్ 02**

మల్లంపల్లి: జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మల్లంపల్లి గ్రామంలో యువకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, యువకులు ఒకచోట చేరి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో పవన్ కళ్యాణ్ మరింత విజయాలు సాధించాలని, ఆయన నాయకత్వంలో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని యువకులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ప్రజా సేవ పట్ల ఉన్న నిబద్ధత తమను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. ఆయన జన్మదిన వేడుకలను మల్లంపల్లిలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వేడుకల్లో మహమ్మద్ ఖలీల్, మురహరి విజయకాంత్, కత్తి హరీష్ గౌడ్తో పాటు పలువురు పవన్ కళ్యాణ్ అభిమానులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# 1000 రోజుల ప్రజాపాలనలో సంక్షేమం--అభివృద్ధికి పెద్దపీట





**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన: ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి**

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణకు తీవ్ర నష్టం.. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా విఫలం**

**కేసీఆర్ రాజీనామా ఎందుకు చేయకూడదో చెప్పండి**

**1000 రోజుల్లో 1 కోటి 24 లక్షల 40 వేలు జీతభత్యాలు తీసుకున్నారు**

**22 వేల కోట్లు ప్రభుత్వం కేసీఆర్ పై వెచ్చించింది**

**బీఆర్ఎస్ ను ప్రజలు మర్చిపోయారు..**

**బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటుంది.. అందుకే నిధులు ఇస్తలేరు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని ఎమ్మెల్యే ఆరోపించారు. తెలంగాణను పునర్నిర్మిస్తామని చెప్పి కుటుంబ పాలన సాగించారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన్ని భారీగా దుర్వినియోగం చేశారని, కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రజలకు ప్రయోజనం కలగలేదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు నిర్బంధ వాతావరణాన్ని ఎదుర్కొన్నారని, అలాంటి పరిస్థితుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను తీసుకొచ్చిందని పేర్కొన్నారు.

**సంక్షేమం--అభివృద్ధి సమతుల్యంగా..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని భూపతి రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 4 లక్షలకుపైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణ దిశగా ముందుకు తీసుకెళ్లామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ వంటి హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు.రైతుల సంక్షేమానికి రూ.1.68 లక్షల కోట్లకు పైగా కేటాయించామని, సుమారు రూ.25 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు.

**విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు ప్రాధాన్యత**

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వైస్‌చాన్స్‌లర్లను నియమించడంతో ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు సుమారు 70 వేల ఉద్యోగాలు కల్పించామని, రాష్ట్రానికి భారీగా విదేశీ పెట్టుబడులను తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కులగణనను దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణలో చేపట్టడం, ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం, గిగ్ వర్కర్ల సంక్షేమానికి చట్టబద్ధమైన రక్షణ కల్పించడం వంటి నిర్ణయాలు సామాజిక న్యాయం దిశగా కీలక అడుగులని భూపతి రెడ్డి అన్నారు.

**రైజింగ్ తెలంగాణ దిశగా అడుగులు**

తెలంగాణను 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'రైజింగ్ తెలంగాణ' విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. జఖ=జు, పురే , =ూా=జు వంటి బృహత్తర ఆలోచనలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత ?? తలసరి ఆదాయం రూ.4 లక్షలకు పైగా ఉందని, దేశ సగటుతో పోలిస్తే గణనీయంగా అధికంగా ఉందని పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కేంద్రం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోంది తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పునర్విభజన చట్టం హామీల విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. రాష్ట్రం చెల్లిస్తున్న పన్నులకు అనుగుణంగా కేంద్రం నుంచి నిధులు రావడం లేదని ఎఅన్నారు. రాష్ట్రం నుంచి రూపాయి పన్ను చెల్లిస్తే అందులో కేవలం 42 పైసల మేరకు తిరిగి వస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధులను అడ్డుకోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తోందని విమర్శించారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చేపడుతున్న పర్యటనలను కూడా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్‌ను అక్రమ కబ్జాల నుంచి రక్షించేందుకు హైడ్రాను ఏర్పాటు చేశామని తెలిపారు.

**కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా విఫలమయ్యారు**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన బాధ్యతను కేసీఆర్ నిర్వర్తించడం లేదని ఆరోపించారు. ప్రతిపక్ష నేత హోదాలో ప్రభుత్వ సౌకర్యాలను అనుభవిస్తూ ప్రజా సమస్యలపై మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడిగా గత 1000 రోజుల్లో లభించిన జీతభత్యాలు సుమారు రూ.1.24 కోట్లు అని, ఆయన భద్రత, వాహనాలు, సిబ్బంది తదితర సౌకర్యాలకు ప్రభుత్వం భారీగా ప్రజాధనాన్ని వెచ్చిస్తోందని భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సౌకర్యాల కోసం గత 1000 రోజుల్లో సుమారు రూ.21 కోట్ల మేర ప్రభుత్వ వ్యయం జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై తన వాణిని వినిపించాల్సి ఉండగా, సభకు పూర్తిస్థాయిలో హాజరు కావడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజాధనంతో సౌకర్యాలు పొందుతూ ప్రజల కోసం పనిచేయని ప్రతిపక్ష నాయకుడు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు."కేసీఆర్‌ను ప్రతిపక్ష నాయకుడిగా ఎందుకు కొనసాగించాలి ప్రజలకు చెప్పాలి. ప్రజల సమస్యల కోసం పనిచేయలేని ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగడం ఎందుకు?" అని భూపతి రెడ్డి ప్రశ్నించారు.

**బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఆదరణ లేదు**

బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని ఎమ్మెల్యే అన్నారు. పదేళ్ల పాలనలో రాష్ట్రంపై సుమారు రూ.9 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల్లో భారీ బకాయిలు పెట్టారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, ప్రజలపై అప్పుల భారాన్ని మోపి వెళ్లిపోయారని విమర్శించారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బీఆర్ఎస్ రాజకీయ మనుగడ కోసం రోడ్లపైకి వస్తోందని, చిల్లర రాజకీయాలకు పాల్పడుతోందని భూపతి రెడ్డి విమర్శించారు. కుటుంబ అంతర్గత రాజకీయాలపై కూడా ఆయన విమర్శలు చేశారు. "బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు మర్చిపోయారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన ఆ పార్టీ రాజకీయ మనుగడ కోసం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనకు ప్రజల మద్దతు ఉంది. రాబోయే రోజుల్లో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రాష్ట్ర గీతా పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, ఐసీడీఎంఎస్ మాజీ చైర్మన్ సాయరెడ్డి, బాగా రెడ్డి, భాస్కర్ రెడ్డి, అమృతాపూర్ గంగాధర్, ఉమ్మాజి నరేష్, పొలసాని శ్రీనివాస్, వాసు సాయిరెడ్డి, జనార్దన్, మోహన్, అంబర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థిని అశ్విని మృతి బాధాకరం

- **షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**మన దునియా,షాద్‌నగర్: సెప్టెంబర్ 02**



షాద్‌నగర్ నియోజకవర్గంలోని కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో బుధవారం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన గిరిజన విద్యార్థిని మూడవత్ అశ్విని మృతి పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత వై. అంజయ్య యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎన్నో ఆశలు, ఆశయాలతో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చేరిన విద్యార్థిని చివరకు తన ప్రాణాలను కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని అంజయ్య యాదవ్ అన్నారు. గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులపై నిరంతరం శ్రద్ధ చూపుతూ, వారి ఆలనా పాలన, సంరక్షణ విషయంలో మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని కారణాలను గుర్తిస్తేనే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలను అరికట్టగలమని అన్నారు. వాస్తవాలను దాచిపెట్టకుండా నిజాలను నిర్భయంగా వెల్లడించడంతో పాటు, మిగతా విద్యార్థుల్లో ధైర్యం నింపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థిని మృతిని రాజకీయ కోణంలో చూడకుండా మానవతా దృక్పథంతో స్పందించాలని అంజయ్య యాదవ్ కోరారు. అశ్విని మృతికి దారితీసిన కారణాలపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అశ్విని మృతికి గల కారణాలను స్పష్టంగా వెల్లడించి ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకరంగా మారాయని, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని అంజయ్య యాదవ్ అన్నారు. విద్యార్థుల్లో ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించి, వారికి మానసిక ధైర్యాన్ని అందించే చర్యలు చేపట్టాలని సూచించారు.అశ్విని కుటుంబ సభ్యులకు అంజయ్య యాదవ్ మరోసారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. విద్యార్థుల భద్రత, సంక్షేమం విషయంలో ప్రభుత్వం, గురుకుల యాజమాన్యాలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు..

## కమ్మదనం గురుకులంలో గిరిజన విద్యార్థిని ఆత్మహత్య..

- **షాద్ నగర్ లో తీవ్ర కలకలం**
- **క్లాస్‌రూమ్‌లోనే ఫ్యాన్‌కు ఉరి..**
- **అశ్విని మృతిపై వీడని ప్రశ్నలు**
- **గురుకులంలో అసలేం జరిగింది..**
- **ఆత్మహత్యకు కారణాలేంటి**
- **మృతదేహాన్ని ప్రైవేటు హాస్పిటల్ నుండి ఉస్మానియాకు తరలించిన వైనం..**

**మన దునియా,రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్:సెప్టెంబర్ 02**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కమ్మదనం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మూడవత్ అశ్విని అనే గిరిజన విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. క్లాస్‌రూమ్‌లోనే ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. ఫ్యాన్‌కు ఉరివేసుకున్న అనంతరం అశ్విని అక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది.ఘటనను గమనించిన పాఠశాల సిబ్బంది అశ్వినిని వెంటనే షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు సమాచారం. అయితే ఆసుపత్రికి తీసుకెళ్లే సమయానికే ఆమె మృతి చెందినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎస్సై సైదులు హుటాహుటిన కమ్మదనం గురుకుల పాఠశాలకు చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టినట్లు సమాచారం. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. అయితే గిరిజన విద్యార్థిని అశ్విని మృతిపై పలు ప్రశ్నలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అశ్విని ఆత్మహత్యకు వ్యక్తిగత సమస్యలు కారణమా? లేక పాఠశాలలో ఎదురైన ఏదైనా సమస్య లేదా వేధింపులు కారణమా అనే అంశాలపై చర్చ జరుగుతోంది. అయితే ఇప్పటివరకు ఈ విషయాలపై ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు. అశ్వినిని ఘటన స్థలం నుంచి ఆసుపత్రికి తరలించే సమయానికి ఆమె పరిస్థితి ఎలా ఉంది? ఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించారా పోలీసుల రాకకు ముందే ఆమెను అక్కడి నుంచి తరలించారా? ఘటన స్థలంలో అసలు ఏం జరిగింది అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. మరోవైపు అశ్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి హుటాహుటిన తరలించినట్లు సమాచారం. పోస్టుమార్టం నివేదికతో పాటు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా విద్యార్థిని మృతికి సంబంధించిన పూర్తి వాస్తవాలు తెలిసే అవకాశం ఉంది. ఘటనపై పాఠశాల యాజమాన్యం నుంచి పూర్తి సమాచారం వెలువడకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రిన్సిపల్ తదితరులను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ వారు ఫోన్‌లో అందుబాటులోకి రాలేదని సమాచారం. విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఘటన గురించి ఎప్పుడు సమాచారం అందించారు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించే ప్రక్రియ ఎలా జరిగింది? అనే అంశాలపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. కమ్మదనం గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని అశ్విని ఆకస్మికంగా ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అశ్విని ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులు ఏమిటి ఘటనకు ముందు ఏం జరిగింది అనే అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. గిరిజన విద్యార్థిని అశ్విని మృతికి దారితీసిన అసలు కారణాలేమిటో పోలీసుల దర్యాప్తు, పోస్టుమార్టం నివేదిక అనంతరం తేలాల్సి ఉంది..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## శ్రీకృష్ణదేవరాయలుగా కిచ్చా సుదీప్.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ భారీ చిత్రం 'దేవరాయ'!



కన్నడ స్టార్ నటుడు, అభినయ చక్రవర్తి కిచ్చా సుదీప్ తన పుట్టినరోజున అభిమానులకు అద్భుతమైన కానుక అందించారు. ఆయన కథానాయకుడిగా రాబోతున్న భారీ చారిత్రక చిత్రానికి 'దేవరాయ' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఫస్ట్ లుక్‌తో కూడిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. ఇందులో సుదీప్, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల పాత్రలో రాజసంగా కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియా సుదీప్ తన సుప్రియాన్వి పిక్చర్ స్టూడియో ద్వారా ఈ సినిమాను సమర్పిస్తున్నారు. టైటిల్ వీడియోలో సుదీప్ లుక్ అత్యంత గంభీరంగా, రాజసం ఉట్టిపడేలా ఉంది. తలపై కిరీటం, మెడలో ముత్యాల హారాలు, ఇతర రాజాభరణాలతో ఆయన ఆహార్యం ఆకట్టుకుంటోంది. గౌర హరి అందించిన నేపథ్య సంగీతం ఈ వీడియోకు మరింత బలాన్ని చేకూర్చింది."చరిత్రను మలుపుతిప్పిన సామ్రాజ్యం, ఒక శకాన్ని నిర్మించిన రాజు, కాలానికి అతీతంగా నిలిచిన లెజెండ్" అనే శక్తివంతమైన వాక్యాలతో చిత్ర బృందం 'దేవరాయ' పాత్రను పరిచయం చేసింది. ఈ వ్యాఖ్యలు శ్రీకృష్ణదేవరాయల కీర్తి ప్రతిష్ఠలకు అద్దం పడుతున్నాయి. తన నటనతో పాత్రలకు ప్రాణం పోసే సుదీప్, ఈ చారిత్రక పాత్ర కోసం అద్భుతంగా రూపాంతరం చెందారని ఫస్ట్ లుక్‌ను చూస్తేనే అర్థమవుతోంది. ఈ భారీ చారిత్రక చిత్రాన్ని 2027 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి.

## 'ఇరుముడి'కి ప్రేక్షకుల బ్రహ్మరథం.. 12 రోజుల్లోనే రూ.200 కోట్ల క్లబ్‌లోకి!

**ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల గ్రాస్ వసూళ్లు దాటిన 'ఇరుముడి'**

**కేవలం 12 రోజుల్లోనే ఈ అరుదైన ఘనత సాధించిన రవితేజ చిత్రం**

**రవితేజ, శివ నిర్వాణ కాంబినేషన్‌కు అన్ని వర్గాల నుంచి అద్భుత స్పందన**

**దీన్ని 'జనరేషనల్ బ్లాక్‌బస్టర్'గా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**

మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రం బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. విడుదలైన కేవలం 12 రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించింది. భావోద్వేగ చిత్రాల దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది.విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లిన 'ఇరుముడి', కేవలం నాలుగు రోజుల్లోనే రూ.100 కోట్ల గ్రాస్ మార్కును చేరుకుంది. రవితేజ మార్క్ ఎనర్జీ, శివ నిర్వాణ శైలిలో సాగే కుటుంబ కథాంశం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు బ్రహ్మరథం పడుతుండటంతో వసూళ్ల ప్రవాహం కొనసాగుతోంది. ఈ అరుదైన ఘనతను పురస్కరించుకుని చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారని, 'ఇరుముడి' ఒక జనరేషనల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందని నిర్మాతలు తమ ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు.




# 'రోమాంచకం' విశేషాలు చెప్పిన సుమంత్ ప్రభాస్.. క్యూట్ స్టోరీ




'మేమ్ ఫేమస్' చిత్రంతో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకున్న నటుడు సుమంత్ ప్రభాస్, ఇప్పుడు 'రోమాంచకం' అనే సరికొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పకుడిగా, ఆయన సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ పతాకంపై నిర్మించిన ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. అనంతిక సనిల్‌కుమార్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ రేపు (సెప్టెంబర్ 3) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుమంత్ ప్రభాస్ చిత్ర విశేషాలను పంచుకున్నాడు.రోమాంచకం సినిమా తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమని సుమంత్ తెలిపాడు. తన పాత్ర కోసం దర్శకుడు వేణుగోపాల్ రెడ్డితో కలిసి దాదాపు ఆరు నెలల పాటు కసరత్తు చేశానని వెల్లడించాడు. "ఇంజనీరింగ్ పూర్తి చేసి స్టార్టప్ కంపెనీ పెట్టాలనుకునే అమాయకమైన, క్యూట్ యువకుడి పాత్ర నాది. ఆ పాత్రలో సహజంగా కనిపించడానికి చాలా హోంవర్క్ చేశాం. కొన్ని సన్నివేశాల కోసం నెలల తరబడి ప్రాక్టీస్ చేశాక, నా నటనలో ఎంతో మెరుగుదల కనిపించింది" అని సుమంత్ వివరించాడు. ఓ అవార్డు ఫంక్షన్‌లో సందీప్ రెడ్డి వంగా తనను కలిసి ఓ 'క్యూట్ స్టోరీ' ఉందని చెప్పారని, ఆ తర్వాత దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రెండున్నర గంటల పాటు కథ వినిపించగా తాను ఎంతో ఆస్వాదించానని గుర్తుచేసుకున్నాడు. పైకి గంభీరంగా కనిపించినా సందీప్, ప్రణయ్ రెడ్డి చాలా మంచి వారని పేర్కొన్నాడు.ఇండస్ట్రీ నుంచి ప్రముఖుల మద్దతు లభించడంపై సుమంత్ సంతోషం వ్యక్తం చేశాడు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌ను కలవడం తన జీవితంలో మర్చిపోలేని సంతోషకరమైన క్షణమని అన్నాడు. తమను ప్రభాస్ ఎంతో ఆప్యాయంగా పలకరించారని, ఆయన చూపిన అభిమానం తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసిందని తెలిపాడు. అలాగే, ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు విజయ్ దేవరకొండ రావడం, తన గురించి పాజిటివ్‌గా మాట్లాడటం ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, విజయ్ తనకు స్ఫూర్తి అని చెప్పాడు. సినిమా ఫస్ట్ కాపీ చూశాక సందీప్ రెడ్డి వంగా తన నటనను మెచ్చుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్నాడు.రొమాన్స్, హ్యూమర్, థ్రిల్ అంశాలతో హైదరాబాద్ నేపథ్యంలో సాగే ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని సుమంత్ ధీమా వ్యక్తం చేశాడు. "ఆరు సంవత్సరాల పిల్లల నుంచి అరవై ఏళ్ల పెద్దల వరకు కుటుంబంతో, స్నేహితులతో కలిసి చూడదగ్గ సినిమా ఇది. ప్రతి సన్నివేశం నవ్విస్తుంది, ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని పంచుతుంది. సినిమా చూశాక 'రోమాంచకం' అనే పదం అందరి నోళ్లలో నానుతుంది" అని అన్నాడు. సంగీత దర్శకుడు వాసుకి వైభవ్ అద్భుతమైన పాటలు ఇచ్చారని, అందులో 'రాధారమణ' గీతం తనకెంతో ఇష్టమని తెలిపాడు. తన తదుపరి చిత్రం 'రాజు వెడ్స్ రాంబై' దర్శకుడు సాయిలుతో ఏషియన్ బ్యానర్‌లో ఉంటుందని, ఈ నెలలోనే షూటింగ్ ప్రారంభం కానుందని సుమంత్ తన భవిష్యత్ ప్రణాళికలను వెల్లడించాడు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com